# KOKILA VOCALS

"సంగీత జ్ఞానము, భక్తి వినా
సన్మార్గము కలదే మనసా"

మంచిపాట ఆనందాన్నిస్తుంది.

మధురగానం మనసుని, శరీరాన్ని మమేకం చేస్తుంది. ఈ లోకం అందించే సర్వసౌఖ్యాల కన్నా సంగీత స్వరలోకం అందించే హాయి, సౌఖ్యం ఎన్నో రెట్లు ఆరోగ్యకరం.

అశ్లీల సాహిత్యపు తీరు, హడావుడి సంగీతపు జోరు వివిధ వాయిద్యాల విన్యాసపు హోరు పిల్లల శారీరక, మానసిక ఆరోగ్యాన్ని, ప్రభంజనంలా పెను తుఫానులా ఊపివేసి, ఆ పసి హృదయాలలో ఏదో తెలియని వింత అలజడులు సృష్టిస్తున్నాయి. వారిని మన సంస్కృతి మూర్తీభవించిన సంప్రదాయ బద్ధమైన సంగీత అమృతవాహినిలో ఓలలాడించి ఆరోగ్యవంతులైన పౌరులుగా తీర్చిదిద్దాలి. ఆ అమృతకలశం పట్టుకుని అపర ధన్వంతరిలా వెలసింది **'కోకిలా ఓకల్స్'.**

పారిశ్రామిక ప్రగతి పథంలో ప్రపంచమంతా ప్రచండవేగంతో పరుగులు తీస్తున్నప్పుడు, భారతదేశం కూడా తన వంతు కర్తవ్య నిర్వహణ కొరకు ఎంతో తాపత్రయపడుతున్న తరుణం ఇది. వ్యాపారవేత్తలందరూ మానసిక ఒత్తిడులతో తలమునకలై పోయి అశాంతితో, ఆరాటంతో అలసట చెంది ఆరోగ్యం కోల్పోతున్న సమయంలో ఆవిర్భవించింది **'కోకిలా ఓకల్స్'.**

ఈ అవసరం మనకన్నా మన పిల్లలకు మరింత ఎక్కువగా ఉంది. పసితనం నుంచీ వారికి సుస్వరం రుచి తెలియాలి. చిన్నతనం నుంచీ వారికి సుసంగీతపు హాయి అలవాటు కావాలి.

వారి శారీరక, మానసిక ఆరోగ్యానికి గానప్రవేశం చక్కటి ప్రయోగం. పిల్లల భావిజీవితం ఆరోగ్యంగా తీర్చిదిద్దటానికి సంగీత శిక్షణను మించిన మంచి సాంస్కృతిక బాటలేదు.

పిల్లలకూ, పెద్దలకూ నేర్చుకునేవారికీ, వినేవారికీ అందరికీ ఆరోగ్యపు హాయిని అందించే ప్రయత్నంగా **'కోకిలా ఓకల్స్'** ఉద్భవించింది.

అలసటగా ఉన్నప్పుడు మంచిగానం వినండి. ఎలాంటి ప్రశాంతత అందుతుందో మీకే తెలుస్తుంది. సంగీతానికి, మన శరీర ఆరోగ్యానికి అవినాభావ సంబంధం ఉంది. ఈ ఆరోగ్య సంగీత సముద్రయానంలో ఈ సంస్థ తనవంతు కృషిగా ఇప్పటికే ఎందరినో సంగీతకారులుగా, సంగీతాభిమానులుగా తీర్చిదిద్దింది.

ఈసంస్థలో సంగీతశిక్షణ ఆరంభించిన పిల్లలు చదువులోనే కాక తదితర కార్యకలాపాల్లో కూడా చురుగ్గా ఉండటమూ, అనేక ఒత్తిడులకు గురయ్యే పారిశ్రామికవేత్తలు **'కోకిలా ఓకల్స్'** లో చేరి ఎంతో శాంతిని, ఉపశమనాన్ని పొంది జీవితంలో మరింత హాయిగా, చురుగ్గా ఉండడం ప్రత్యక్ష సత్యం.

సంగీతాభిమానులకు కల్పవృక్షంలాంటి ఈ సంస్థ శాఖోపశాఖలుగా విస్తరించడానికి, సర్వాంగ సుందరంగా పుష్పించడానికి మీ వంతు సహకారాన్ని అందించమని కోరుతున్నాం. ఈ భగీరథ ప్రయత్నంలో మీరు కూడా భాగస్వాములు కావాలని కోరుకుంటున్నాం.




చిన్న వయసులోనే గొంతు విప్పిన **శ్రీ డి. సుబ్బారాయుడు** తన శైలిలో గాత్ర సంగీత లహరిలో తనదంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారు. ప్రముఖ సంగీత గురువు **శ్రీమతి సుందరీ జానకిరామన్** దగ్గర శిక్షణ పొందిన అనంతరం ఆయన ఆకాశవాణి, దూరదర్శన్‌లలో లలిత సంగీతం ఆర్టిస్టుగా శ్రోతలకు సుపరిచితులే. వివిధ ఆడియో కంపెనీల తరపున దాదాపు ౩౫ క్యాసెట్లకు స్వరకల్పన చేశారు. ముద్దాయి - ముద్దుగుమ్మ, నర్తకి చలనచిత్రాలలో పాటలు పాడారు. కర్ణాటక గాత్ర సంగీతం, లలిత సంగీతంలో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నారు. శారీరక మానసిక ఆరోగ్యానికి గాత్ర సంగీతం పరమౌషధం అనే లక్ష్యంతో **'కోకిల ఓకల్స్'** నెలకొల్పారు.


**'కోకిలా ఓకల్స్'**

ఇంటి నెం. ౨-౮౧/౬౫, పాండురంగనగర్

హైదరాబాద్ - ౧౮.




## కోకిలా ఓకల్స్ - సంగీత సాధన

ఈ నవాభ్యుదయ విశాల సృష్టిలో
రాజీపడని లక్ష్యంతో లయబద్ధమైన లాలనతో
నిరంతర దీక్షతో దేదీప్యమైన దృష్టితో
నిస్వార్థమైన ఆశయంతో ఉద్భవించింది
ఈ ముద్దుల కోకిలా ఓకల్స్

మృదువైన స్వరముతో, మధురమైన గానంతో
మనోరంజకమైన భావనతో
మమతానురాగాల సమ్మేళనతో
జనరంజకమై వెలుగొందాలని
పండిత, పామర మృదుమధుర
హృదయాలను పులకింపజేయాలని
మా ఆశీర్వచన నీరాజనాలు

**డా॥ కె. యల్. కుమార్**




D. సుబ్బారాయుడు
**కోకిలా ఓకల్స్**
H. No. 9-81/65, పాండురంగానగర్
హైదరాబాద్ - 500 018.
Ph : 293297.

# KOKILA VOCALS

( Organization to Propagate Classical Music )

D. Subbarayudu, H. No. 9-81/65, Panduranga Nagar,
Sanathnagar, Hyd'bad-18.

**invites you one and all**

**For the Inaugural Musical Programme**

**on 11th January 1997 at 5-45 p. m.**

**at HARI HARA KALA BHAVAN**

Chief Guest

Dada Saheb Phalke Awardee
Padmabhushan **Dr. Akkineni Nageswara Rao**

Presided by

Gnana Peeth Awardee
Aacharya **Dr. C. Narayana Reddy**

Releasing the Souvenir

**Sri Tammineni Sita Ram**
Hon'ble Minister for Information & Public Relations, Govt, of A. P.

Presenting the Momentoes

**Sri Sripada Rao**
Ex. Speaker A. P. Legislative Asembly

From SWARANJALI


SWARANJALI
44/3RT. VIJAYANAGAR COLONY. HYD. Ph: 227110
DEVOTION
CONCERT
G.B. Super Market.